www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -94 ఆదివారం19 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం





భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం
స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం
అరగంటలోపే సరిదిద్ది పూర్తి చేసిన షార్
ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం
ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

2లో.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించిన కేంద్రం
ఉత్తమ నటులుగా మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్.. ఉత్తమ నటిగా యామి గౌతమ్
తెలుగులో పలు విభాగాల్లో సత్తా చాటిన 'పుష్ప 2', 'ఖల్కి', 'కమిటీ కుర్రోళ్లు'
ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370', ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'ఖల్కి'
ఉత్తమ దర్శకుడిగా 'అమరన్' చిత్రానికి రాజ్ కుమార్ పెరియసామి



**న్యూఢిల్లీ,జులై 18,ప్రజావినికిడి**
72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ **మిగతా 2లో...**

# గోదావరిలో విషాదం..
## చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి



చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి
పోలవరం జిల్లా ఎటపాక లో విషాదకర ఘటన
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు
ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్

**పోలవరం జులై 18,ప్రజావినికిడి**
పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
**మిగతా 2లో...**

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు



జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ
కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా
ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి
తెలంగాణలో లూటీ జరుగుతోంది
మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది
చాయ్ పే చర్చాను మరచిన రాహుల్

**హైదరాబాద్,జులై 18,ప్రజావినికిడి**
ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది
మిగతా 2లో...

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స



2లో.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం



ప్రజల ప్రాణాలతో చెలగామడితే కఠిన చర్యలు
ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం
సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు
వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలిన
అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన
ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,జులై 18,ప్రజావినికిడి**
ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. **మిగతా 2లో...**

# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**హైదరాబాద్‌జులై 18,ప్రజావినికిడి**
కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్




దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ -వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులకుతున్న నేతలు
నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల -నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు
అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు

**హైదరాబాద్,జులై 18,ప్రజావినికిడి**
దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు**మిగతా 2లో...**

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి**

ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు



సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. మీరు
నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం

**మొదటిపేజీ తరువాయి**

ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం

**శ్రీహరికోట,జులై 18,ప్రజావినికిడి**

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన ప్రక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన దజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది. ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు.
ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

**మొదటిపేజీ తరువాయి**

నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# గోదావరిలో విషాదం..

**మొదటిపేజీ తరువాయి**

ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరఫున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

## హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

## సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స

**న్యూఢిల్లీ,జులై 18,ప్రజావినికిడి** దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ దిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని దిల్లీ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

### వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతర్‌మంతర్‌కు రావాలని కోరుతున్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత దిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద్'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. మరోవైపు ఆసుపత్రిలోకి ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించకపోవడంతో అక్కడి సిబ్బందిపై వాంగ్‌చుక్ భార్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి



మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు
బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పాటించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్



విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్



**హయత్ నగర్,(ప్రజావినికిడి):** విజయవాడ కనుక దుర్గమ్మను దర్శించుకొని అమ్మవారికి తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు కన్నీరు పెట్టుకున్నారని ఇకనైనా దుర్గమ్మ కరుణించి వర్షాలు బాగా కురవాలని రైతుల కళ్ళల్లో సంతోషం చూడాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు తెల్లవారుజామున అమ్మవారి దర్శనం అవ్వడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారి కృప ప్రతి కుటుంబం పై ఉండాలని మొక్కుకున్నానని తెలిపారు అమ్మవారిని దర్శించుకున్న వారు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ శిర్ర సాయిలు గండు నరసింహ,రుప్ల నాయక్ పెద్దయ్య తదిర్లు పాల్గొన్నారు

## శాంతియుతంగా కొనసాగుతున్న సోనం వాగ్చావ్ నిరాహార దీక్ష ఆపివేయడాన్ని ఖండిస్తున్నాం..

**భారత జాతీయ మహిళా సమాఖ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. ఫై మీద..**



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** ఢిల్లీలో గత జూన్ 20 నుండి కాక్రోచ్,జనతా పార్టీ దాదాపు నెల రోజులుగా శాంతియుత పోరాటం కొనసాగిస్తున్నారు ఇరవై ఒక్క లక్షల మంది నీట్ ఎగ్జామ్ రాశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజుల పోరాటాన్ని కాలరాస్తుంది. ఈ అట్లాగే విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని న్యాయమైన డిమాండ్తో, అట్లాగే 200 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తు పోరాటం కొనసాగిస్తున్న వారికి మద్దతుగా,పోరాటంలో ప్రముఖ విద్యావేత్త,సోనం వాంగ్చో,గత 20,రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తుండగా అనేక పార్టీల వాళ్లు మేధావులు విద్యార్థులు విద్యార్థి సంఘాలు,ఆయనకు మద్దతుగా వచ్చి మేమున్నామని ధైర్యము విద్యార్థులకు వారికి తెలియజేస్తుండగా కేంద్ర ప్రభుత్వానికి మింగుడు పడలేక ప్రశంసలు అందుకుంటున్న సోనం లాంగ్చొ గారిని ఎట్లయినా నిరాహార దీక్ష చేయనీయకుండా చేయాలని శనివారం రోజు ఏడు గంటలకు పోలీసులు సివిల్ డ్రెస్ లో వచ్చి వారిని తీసుకు వెళ్తూ మధ్యలో వచ్చిన విద్యార్థులను వారిపై లాఠీ చార్జీలు చేసి శనివారం ఉదయం జనసాంద్రత తక్కువగా ఉంటుంది పిల్లలందరూ ఫ్రెష్ అవ్వడానికి వెళ్తారు ఆదివారం రోజు ఎక్కువమంది పాల్గొనే అవకాశం ఉందని గమనించి శనివారం రోజు ఉదయము వాయించో గారిని ఢిల్లీ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు వారి ఆరోగ్యం క్షనిస్తుందని అట్లాగే హైకోర్టు ఆదేశాల మేరకే పోలీసులు వారిని తీసుకెళ్లామని చెప్పడం జరుగుతుంది. ఈరోజు న్యాయమైన పోరాటం శాంతియుతంగా అనేకమంది పిల్లలు ఆత్మహత్య పేపర్ లీకేజ్ ద్వారా అయినా సంఘటన అందరికీ తెలిసినదే ఈరోజు వారి నిరాహార దీక్షను ఆపివేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పార్టీల వారీగా ప్రజాసంఘాల వారీగా కార్యక్రమాలు చేపట్టాలి ఢిల్లీలో చేపట్టిన శాంతియుత పోరాటానికి మేము సైతం మీకు అండగా ఉన్నామని ధైర్యం కల్పించి నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ఆశ్చర్యపోయే విధంగా ఉండాలని అందరూ ఒకే మాట ఒకే బాట లో నిలబడి విద్యార్థులకు అండగా వారి భవిష్యత్తు కోసం మేము సైతం ఉన్నామని ధైర్యం కల్పించే విధంగా శాంతియుత పోరాటాలు చేపడుదాం అని అన్నారు

## అద్దె వెహికల్ యజమానుల బకాయిలు విడుదల చేయాలి




**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సేవలందిస్తున్న సుమారు 5వేల అద్దె వాహనాల యజమానులకు గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.నర్సింగ్ యాదవ్ కోరారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ప్రస్తుతం ప్రభుత్వం 2017లో నిర్ణయించిన నెలకు రూ.34,000 అద్దె చార్జీలనే చెల్లిస్తోందని, అయితే పెరిగిన డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు, ఈఎంఐలు, వాహనాల నిర్వహణ ఖర్చులు దృష్ట్యా ఈ మొత్తాన్ని నెలకు రూ.55 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి, ప్రతి నెల 5వ తేదీలోగా అద్దె బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వానికి పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. బిల్లులు చెల్లించకపోవడంతో వాహన యజమానులు ఈఎంఐలు, ఇన్సూరెన్స్, నిర్వహణ ఖర్చులను సొంతంగా భరిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిపేర్కొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలకు పైగా అద్దె వాహనాల సేవలను నిలిపివేయాల్సి వస్తుందని తెలంగాణ అద్దె వెహికల్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ప్రభుత్వానికి ఎన్నో ఏండ్ల నుండి సేవలందిస్తున్న తమ సమస్యలను పరిష్కరించి సుమారు 5 వేల కుటుంబాలకు న్యాయం చేయాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం..

**రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్..**





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా,క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని,ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్,క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి




పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని,ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.


పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని,ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతా భావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం







**బోధన్,(ప్రజా వినికిడి):** నిజామాబాద్ బోధన్ పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా హరే కృష్ణ సేవా కుంజ్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరే కృష్ణ సేవా కుంజ్ భక్త బృందం ప్రతినిధులు విటల్ ప్రభు, వైశాలి మాట్లాడుతూ రథయాత్రను గత ఆరేండ్ల నుండి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రథయాత్రలో భాగంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. హెచ్.జి.జనన్ నివాస్ ప్రభుజీచే భక్తిశ్రద్ధలతో హరికథ గానం, హెచ్.జి.గౌర్ గోపాల్ దాస్ అధికారి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. పరిసర ప్రాంతాల భక్తులు,ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొని,శ్రీ జగన్నాథ స్వామి వారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు పొందారని సేవకుంజ్ భక్త బృందం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విటల్ ప్రభు, వైశాలి మాతాజీ, రాము ప్రభు,రవి ప్రభు,శ్యామ్ ప్రభు,మాధవి మాతాజీ,వాణి మాతాజీ,శాంతి మాతాజీ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-44పై నిత్యం ట్రాఫిక్ కష్టాలు..

**నిలిచిపోయిన లారీతో కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనాలు**

**మదనపల్లి..పాలమాకుల.. మధ్య గంటల తరబడి నిలిచిపోయిన ట్రాఫిక్..**

**ట్రాఫిక్ పోలీసుల జాడ లేక వాహనదారుల ఇక్కట్లు**



**శంషాబాద్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎన్‌హెచ్-44పై మదనపల్లి గ్రామం నుంచి పాలమాకుల గ్రామం వరకు హైదరాబాద్ వైపు శనివారం భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రహదారి మధ్యలో ఓ లారీ నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర కార్లు, బస్సులు,లారీలు వరుసగా నిలిచిపోయాయి. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు.ఎదుర్కొన్నారు. ఘటన జరిగి ఇంత సమయం గడుస్తున్న ఇప్పటి వరకు పోలీసులు,కానీ ట్రాఫిక్ సిబ్బంది గాని అక్కడికిచేరుకోకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు వెళ్లే అంబులెన్స్‌లకు కూడా దారి లేకపోవడం ఆందోళన కలిగించే అంశంగా మారింది.

ప్రస్తుతం హైదరాబాద్‌బెంగళూరు జాతీయరహదారి (ఎన్‌హెచ్-44)లో ఆరు వరుసల విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తరచూ ఇలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు, వాహనదారులు చెబుతున్నారు. రోడ్డు పనుల కారణంగా వాహనాల రాకపోకలు ఇప్పటికే నెమ్మదిగా సాగుతుండగా,ఒక వాహనం నిలిచిపోయినా వెంటనే భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్న పరిస్థితి నెలకొంది.

జాతీయ రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు,పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,రద్దీ సమయాల్లో ట్రాఫిక్ పోలీసులను అందుబాటులో ఉంచాలని వాహనదారులు ప్రభుత్వాన్ని, జాతీయ రహదారిఅధికారులను కోరుతున్నారు.

అప్పుడే నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

**ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**యువ సంగ్రామ సదస్సుకు భారీ ఎత్తున యువతతో బయలు దేరిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఏదైతే ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేకహామీలుఇచ్చింది...ఎన్నికల్లో విద్యార్థులు,యువకులు తమ కళ్లకు చక్రాలు కట్టుకొని కార్యకర్తల కంటే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీకి పని చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారు..కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంయువకులను,విద్యార్థులను మోసం చేసింది.ఉద్యోగ నియామకాలు ఇవకుండా నిరుద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందనీ ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో కేటీఆర్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వందల వాహనాలలో వేల మంది నిరుద్యోగ యువకులు భయాలు దేరారు.

**భారీ వాహన కాన్వాయ్,వేల మంది యువకులతో..**

ఈ సందర్భంగా పట్టంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు భారీర్యాలీనిర్వహించారు..అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు..

**2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి..?**

ఆనాడు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం..ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని,కానీ ఆ హామీ ఇప్పటి వరకు కూడా అమలు కాలేదని ఆరోపించారు.నిరుద్యోగులకు ఇప్పటి వరకు కూడా కొత్త నోటిఫికేషన్ వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు..

గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో వేసిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చారే తప్ప కొత్తగా ఏమి ఇవ్వలేదని,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని దిన స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే వరకు పోరాడతామని అన్నారు.

# ప్రజాలను ముందుకు తీసుకెళ్లేది కాంగ్రెస్ పార్టీ

**అరుముల యమునారెడ్డి**



**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):**ప్రజాలను ముందుకు తీసుకెళ్లేది కాంగ్రెస్ పార్టీ అని ప్రతి ఒక్కరికి ఫలాలను అందజేయడమే తమ లక్ష్యమని ఆల్ ఇండియా ప్రియాంక గాంధీ సంఘటన్ (పీజీఎస్ఏఐ) రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.యమునారెడ్డి అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘటన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.యమునారెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడటమే తమ ఉద్దేశమన్నారు. అంతే కాకుండా గత పదేళ్ల పై నుండి బీజేపీ పరిపాలనలో ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. ప్రియాంక గాంధీ ప్రధానిగా అయ్యే అవకాశాలు ప్రజులు కల్పిస్తే దేశం సుపరిపాలనలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అంటే ఒక క్రిస్టియన్,ముస్లిం అనే ముద్రలో ప్రతిపక్షాలు ఎత్తి చూపుతున్న తరుణంలో హిందూ ఓటు బ్యాంక్ ను కాపాడుకోవడం కోసం కృషి చేస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేసిందని,ఈ ఉద్యమంలో హిందువులు, ముస్లింలు కూడా పాల్గొన్నారని, బీజేపీ ఒక్క హిందువులను మాత్రమే చూస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అలా కాదని అన్ని కులాలు, మతాలను ఒక్కటిగానే చూస్తుందని కొనియాడారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ఫలాలు దళారుల చేతికి పోకుండా నేరుగా ప్రజులకు చేరేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో సంఘటన్ ప్రతినిధులు జి. రామారావు, కవితా హీరా నందాని,సర్దార్ రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ హటావో-జేపీ దర్గా బచావో

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి..**

**కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి..**





**షాద్నగర్,(ప్రజావినికిడి):** షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్లో ప్రతిపాదిత ఎకో టౌన్ (డంపింగ్ యార్డ్) ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి డిమాండ్ చేశారు.

**"డంప్ యార్డ్ హటావో-జేపీ దర్గా బచావో".**

ఉద్యమంలో భాగంగా పోరాట నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ఆయన మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనను పోలీసులు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా, అక్కడి నుంచి తప్పించుకుని జహంగీర్ పీర్ దర్గా వద్దకు చేరుకుని ఆందోళనకారులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన ఎండి ఖాదర్ గోరి, పచ్చని పంట పొలాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం తీవ్ర కాలుష్యానికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం,వ్యవసాయం,భూగర్భ జలాలపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గతంలో పరిశ్రమల అభివృద్ధి కోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఇప్పుడు డంపింగ్ యార్డ్కు కేటాయించడం దురదృష్టకరమని అన్నారు. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకోసం వినియోగించాల్సిన భూములను హైదరాబాద్ నగర చెత్తను తరలించే కేంద్రంగా మార్చడం సమంజసం కాదని విమర్శించారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే సిద్ధాపూర్తో పాటు పరిసర గ్రామాలు కూడా కాలుష్య ప్రభావానికి గురవుతాయని,భూముల విలువలు తగ్గిపోవడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనేఈప్రతిపాదననుఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో ప్రజలతో కలిసి గాంధేయ మార్గంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.ఈ ఉద్యమం రాజకీయాలకు అతీతంగా ప్రజల భవిష్యత్తు,పర్యావరణ పరిరక్షణ కోసం కొనసాగుతోందని పేర్కొన్న ఆయన,డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకురావాలనిపిలుపునిచ్చారు.అలాగే భక్తుల మనోభావాలను గౌరవిస్తూ జహంగీర్ పీర్ దర్గా పరిసరాలను పరిశుభ్రంగా,పవిత్రంగా కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నందిగామ పోలీస్ స్టేషన్ నుండి కార్తీక్ రెడ్డి ని, రైతులను బేషరతుగా విడుదలకు డిమాండ్..

**నిరసనలో పాల్గొన్న:మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**నిరసనతో బేషరతుగా కార్తీక్ రెడ్డి ని,రైతులను విడుదల చేసిన పోలీస్ యంత్రాంగం..**





**నందిగామ,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహుదూర్గూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల నిరసనకు మద్దతుగా వెళ్లిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని అలాగే రైతులను పోలీసులు అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్ తరలించడంతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అలాగే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నందిగామ మండల పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని కార్తీక్ రెడ్డికి అదేవిదంగా రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వ భూసేకరణకు మరియు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ,పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని,రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా,బేషరతుగా విడుదల చేయాలని కోరగా పోలీసులు ఆయనను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో గులాబీ గర్జన

## యువ సంగ్రామ సదస్సుకు భారీ తరలిన గులాబీ శ్రేణులు..

**మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ కు తరలివెళ్లిన నియోజకవర్గ గులాబీ యువ నేతలు**

**వాహన శ్రేణిని ప్రారంభించిన బీఆర్ఎస్ యువనేత వై. మురళీకృష్ణ యాదవ్ -ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చురకలు**





**షాద్ నగర్,(ప్రజావినికిడి);**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో జై తెలంగాణ నినాదాలతో మారు మ్రోగింది.ముక్తకంఠంతో గులాబీ శ్రేణులు గర్జించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ వ్యతిరేక నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చినహామీలనునెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు తగిన బుద్ధి చెబుతామనిహెచ్చరించారు.

శనివారం హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువ సంగ్రామ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు బారీగా తరలిన నేపథ్యంలో పలువురు బిఆర్ఎస్ నేతలు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా యువతకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంవ్యవహరిస్తుందని, ఉద్యోగాలు, ఉపాధి వనరులు చూపకుండా తెలంగాణ యువతను మోసం చేసిందని మండిపడ్డారు. హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వ నిలదీస్తూనే ఉంటామని,రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మరో మారు కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తామని చెప్పారు.ఇందులో భాగంగానే రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ వద్ద భారీ వాహన శ్రేణికి బీఆర్ఎస్ నాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్ జెండాను ఊపి ప్రారంభించారు.ఇదిలా ఉంటే యువ సంగ్రామ సదస్సుకు నియోజకవర్గంలోని నలుమూలల నుండి గులాబీ శ్రేణులు ఊహించని రీతిలో తరలివచ్చారు.దీంతో యువనేతల్లో నూతన ఉత్సాహం నెలకొంది.జై తెలంగాణ,జై కేసీఆర్,జై అంజన్న అంటూ నినాదాలు చేస్తూ సరూర్ నగర్ కు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ యువత పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడం..

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందిబిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి..**

**బహుద్దూర్గూడ రైతులకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్**

**నందిగామ పోలీస్ స్టేషన్కు తరలింపు..**






**శంషాబాద్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహుద్దూర్గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. భూముల సేకరణ కోసం అధికారులు గ్రామానికి చేరుకోగా,ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు,సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.ఆందోళన చేస్తున్న బాధిత రైతులు,గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.అనంతరం ఆయనను రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న షాద్నగర్ బీఆర్ఎస్ నాయకులు రాజా వరప్రసాద్,రాంబల్ నాయక్, వంకాయల నారాయణ రెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్ నందిగామ పోలీస్ స్టేషన్కు చేరుకుని కార్తీక్ రెడ్డికి సంఘీభావం తెలిపారు.రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన తాను వెనక్కి తగ్గేది లేదన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. అరెస్టులతో భయపడేది లేదు.రైతులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు.రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం.. అని కార్తీక్ రెడ్డి అన్నారు.బహుద్దూర్ గూడ రైతులకు న్యాయమైన పరిహారం,ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇవ్వకుండా బలవంతంగా భూములు సేకరించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.రైతుల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు.

# తెలంగాణ ఉద్యమం.. జ్ఞాపకాలు,త్యాగాలు,బాధ్యత

**"అమరుల స్తూపం స్మారక చిహ్నం కాదు,భావితరాలకు స్ఫూర్తి కేంద్రం..**

**తెలంగాణ ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం తునప్రాయంగా వదిలేశాను.**

**ఉద్యమం నాలో ఒక అధ్యాయం కాదుడ నా జీవితమే - నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ జరగబోతోందనే వార్త విన్న నాటి నుంచి నా మనసు మళ్లీ తెలంగాణ ఉద్యమ రోజులలోకి వెళ్లిపోయింది.పదిహేనేళ్ల క్రితం వినిపించిన నినాదాలు, కనిపించిన ముఖాలు, అనుభవించిన కష్టాలు,కన్నీళ్లు, త్యాగాలు ఒక్కొక్కటిగా జ్ఞాపకాలుగా కళ్లముందు కదలాడుతున్నాయి.అమరవీరుల స్తూపం కేవలం ఒక స్మారక చిహ్నం కాదు.. అది మన ఉద్యమ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం.

### అమరుల స్తూపం చిహ్నం కాదు,ఉద్యమ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం..

తెలంగాణ ఉద్యమానికి షాద్‌నగర్ చౌరస్తా ఒక చారిత్రక వేదిక.వంటావార్పులు,సకల జనుల సమ్మె,రాస్తారోకోలు, రైలురోకోలు,నిరాహార దీక్షలు, కొవ్వొత్తుల ర్యాలీలు, మానవహారాలు,సాంస్కృతిక కార్యక్రమాలు.. ఇలా ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో ఉద్యమం సాగేది.ప్రజల్లో కనిపించిన ఆవేదన, యువతలో కనిపించిన ఆవేశం, తెలంగాణ కోసం ప్రతి ఒక్కరిలో కనిపించిన తపన నేటికీ మరువలేనివి.

### ఉద్యమ సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ఉపాధ్యాయ సంఘాలు సమైక్యవాదానికి మద్దతు ఇస్తున్న పరిస్థితుల్లో,తెలంగాణ ఉద్యమానికి ఉపాధ్యాయుల మద్దతు అత్యంత అవసరమని నేను భావించాను.
ఉపాధ్యాయ వర్గం ఉద్యమంలో భాగస్వామి కాకపోతే తెలంగాణ ఆకాంక్ష సమాజమంతా విస్తరించదని నమ్మాను.అందుకే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో పూర్తిస్థాయిలో అడుగుపెట్టాను.నా జీవితంలో తీసుకున్న అత్యంత కఠినమైన,కానీ అత్యంత గర్వించదగ్గ నిర్ణయం అదే.

### ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత ఉద్యమమే నా జీవితమైంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు ఉమ్మడి రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లో జరిగిన అనేక ఉద్యమ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నాను.
గ్రామాల నుంచి పట్టణాల వరకు,చౌరస్తాల నుంచి బహిరంగ సభల వరకు, నిరసనల నుంచి చైతన్య సభల వరకు తెలంగాణ స్వరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతుబాధ్యతనునిర్వర్తించాను.
వివేకానంద విద్యాసంస్థల కార్యదర్శిగా ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమానికి విద్యాసంస్థల మద్దతు ఎంతో అవసరమని భావించాను. యాజమాన్యాలను చైతన్యపరిచి,విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమంలో పాల్గొనేలా ప్రోత్సహించాను.తెలంగాణ భావజాలం కళాశాలల గడప దాటి సమాజమంతా వ్యాపించాలనే లక్ష్యంతో అనేక అవగాహన కార్యక్రమాలు




నిర్వహించాము.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అనేక బహిరంగ సభలు,నిరసన కార్యక్రమాలు,చైతన్య యాత్రల నిర్వహణలో క్రియాశీలకంగా పనిచేశాను. అలాగే ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో నిర్వహించిన ఉద్యమ కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషించాను.

### తెలంగాణ ఉద్యమం ఒక్క పార్టీకి చెందిన ఉద్యమం కాదు.అది యావత్ తెలంగాణ సమాజం ఉద్యమం..

తెలంగాణ రాజకీయ జేఏసీ పిలుపు మేరకు వివిధ రాజకీయ పార్టీలు,ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు,విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి పోరాడాయి. నేను కూడా తెలంగాణ జేఏసీ నాయకులతో,జేఏసీలో భాగస్వాములైన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి భుజం భుజం కలిపి ఉద్యమంలో పాల్గొన్నాను. షాద్‌నగర్, ఉమ్మడి మహబూబ్‌నగర్,ఉమ్మడి రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లో నిర్వహించిన ర్యాలీలు, ధర్నాలు,రాస్తారోకోలు, రైలురోకోలు,బహిరంగ సభలు, చైతన్య యాత్రల్లో కలిసి పనిచేశాము.
తెలంగాణ రాష్ట్ర సాధన అనే ఒక్క లక్ష్యంతో రాజకీయ భేదాలకు అతీతంగా అందరం కలిసి సాగించిన ఆ సమిష్టి పోరాటమే తెలంగాణ విజయానికి బలమైన పునాది.

### తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు రోజుల నిరాహార దీక్ష.

దీక్ష చేపట్టిన సందర్భం నా జీవితంలో మరచిపోలేని అధ్యాయం.ఆ దీక్షకు విచ్చేసి ఉద్యమానికి సంఘీభావం ప్రకటించిన నాగం జనార్దన్ రెడ్డి ప్రోత్సాహం నాకు మరింత ధైర్యాన్నిచ్చింది. తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ పాత్ర విశిష్టమైనది.

### ముఖ్యంగా జి.కిషన్ రెడ్డి చేపట్టిన పోరు యాత్ర..

తెలంగాణ ఉద్యమానికి కొత్తఊపునిచ్చింది.షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేటకు అనుకున్న సమయానికి ఆలస్యంగా వచ్చినప్పటికీ వేలాదిమందివిద్యార్థులు,యువత,మహిళలు, రైతులు గంటల తరబడి ఎదురుచూసి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

షాద్‌నగర్ చౌరస్తాలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. అనంతరం కొందుర్గు మండలంలోని గ్రామాల్లో రాత్రి పన్నెండు గంటలు,ఒంటి గంట దాటినా ప్రజలు చెదరిపోకుండా నిలబడ్డారు.
మూడు వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్న ఆ స్వాగతం తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటిచెప్పింది.ఆ కార్యక్రమం మొత్తం నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించడం నా జీవితంలో ఒక గర్వకారణమైన జ్ఞాపకం.షాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన రైలురోకో కార్యక్రమంలో కిషన్ రెడ్డితో కలిసి పాల్గొన్న సందర్భం కూడా ఉద్యమ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.తెలంగాణ సాధన కోసం ఢిల్లీలో కిషన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో నేను కూడా పాల్గొన్నాను.

### ఢిల్లీలో నిర్వహించిన చలో పార్లమెంట్ కార్యక్రమం..

పార్లమెంట్ వైపు కదులుతున్న ఉద్యమకారులపై పోలీసులు వాటర్ కేనన్లతో నీటి ప్రవాహాన్ని ప్రయోగించారు.ఆ దెబ్బలు నాకు గాయాలుగా అనిపించలేదు. తెలంగాణ కోసం చెల్లించిన మూల్యంగా,ఉద్యమానికి గుర్తుగా భావించాను.
ఆ రోజు నా మనసులో ఒకటే ఆలోచన..తెలంగాణ తప్పకుండా సాధిస్తాం అనే నమ్మకం ఏర్పడింది.

### నేను మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో..

అప్పటి భారతీయ జనతా పార్టీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి సుష్మా స్వరాజ్ మహబూబ్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా,నేను అప్పటి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిమ్మాపూర్‌లో ఆమెకు స్వాగతం పలికే కార్యక్రమాన్ని నిర్వహించాను.పాలమూరులో జరిగిన బహిరంగ సభలో ఆమె తెలంగాణయువత,బలిదానాలు



చేసుకోవద్దు.. మీరు కలగన్న తెలంగాణ తప్పకుండా సాధ్యమవుతుంది.అని సుష్మ స్వరాజ్ ఇచ్చిన భరోసా ఉద్యమానికి అపారమైన ధైర్యాన్ని ఇచ్చింది.ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో, శ్రీనివాస్ గౌడ్ తో కలిసి భూర్గుల గ్రామంలో నిర్వహించిన పల్లె పిలుపు కార్యక్రమాలు..

### "పల్లె పిలుపు పేరుతో"

"పల్లె పిలుపు" పేరుతో గ్రామ గ్రామాన తిరుగుతూ తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన రోజులు ఉద్యమ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతాయి.ఒక కళాశాల అధిపతిగా ఉన్న నేను,వేలాది మంది విద్యార్థులు చూస్తుండగా ఎలాంటి హోదా,భేషజాలు లేకుండా షాద్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై కూర్చొని ఉద్యమంలో పాల్గొనడం నా జీవితంలో గర్వించదగ్గ క్షణం.పదవి కంటే ఉద్యమం గొప్పదని, వ్యక్తిగత భవిష్యత్తు కంటే తెలంగాణ భవిష్యత్తు ముఖ్యమని నేను నమ్మాను.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆనంద క్షణాల్లో కేశంపేట మండలానికి చెందిన ఉద్యమ గాయకుడు, కళాకారుడు శేఖర్ అకస్మాత్తుగా మరణించడం ఉద్యమానికి తీరని లోటు.ఉద్యమానికి తన గళంతో ఊపిరి పోసిన కళాకారుడు విజయాన్ని పూర్తిగా ఆస్వాదించకముందే మనల్ని విడిచి వెళ్లడం బాధాకరం.

### 1200 మంది యువత బలిదానాల ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం..

తెలంగాణ కోసం వేలాది మంది ఉద్యమకారులు జైలు శిక్షలు అనుభవించారు.దాదాపు 1200 మంది యువత తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగాలుఎన్నటికీమరువలేనివి. అయితే భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు అవసరమైతే, అవి ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా,ప్రజలను చైతన్యపరుస్తూ సాగాలి.మరో తల్లి తన బిడ్డను ఉద్యమం కోసం కోల్పోయే పరిస్థితి మళ్లీ రాకూడదు.

### అమరుల స్తూపం స్మారక చిహ్నం కాదు, భావితరాలకు స్ఫూర్తి కేంద్రం

షాద్‌నగర్‌లో నిర్మితమైన తెలంగాణ అమరవీరుల స్తూపం కేవలం ఒక స్మారక చిహ్నం కాదు.అది అమరవీరుల త్యాగాలకు ప్రతీక.తెలంగాణ ఆత్మగౌరవానికి చిహ్నం. భావితరాలకు స్ఫూర్తి కేంద్రం. ఉద్యమం అంటే ఏమిటి? త్యాగం అంటే ఏమిటి? ప్రజల ఆకాంక్ష ఎంత గొప్పదో చెప్పే సజీవ చరిత్ర.తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఉద్యమ ఆకాంక్షలు పూర్తిగా నెరవేరాలంటే ఇంకా ఎంతో చేయాల్సి ఉంది.ముఖ్యంగా పాలమూరు ప్రజలకు సాగు, తాగునీరు అందాలి.

### నీళ్లు,నిధులు,నియామకాలే ఉద్యమ స్ఫూర్తి..

వలసలు ఆగాలి.కరవు చరిత్ర కావాలి. దేశ నిర్మాణంలో చెమటోడ్చిన పాలమూరు కూలీలకు న్యాయం జరగాలి. పాలమూరుకు రావాల్సిన ప్రతి నీటి చుక్క అందాలి.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి అంటే ఇదే.అమరవీరుల స్తూపాలు కేవలం రాతితో నిర్మించిన కట్టడాలు కావు.అవి ఒక తరం కన్నీళ్లతో,వేలాది కుటుంబాల త్యాగాలతో, లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలతో నిర్మితమైన చరిత్ర.ఆ చరిత్రను గుర్తుంచుకోవడం మాత్రమే కాదు,వారు కలలు కన్న సమానత్వం,సామాజిక న్యాయం,నీటి హక్కు,ఉద్యోగ అవకాశాలు,స్వాభిమానంతో కూడిన తెలంగాణను నిర్మించడం మనందరి బాధ్యత. అమరవీరులకు మనం అర్పించే నిజమైన నివాళి పూలమాలలు కాదు,వారు ఆశించిన తెలంగాణను సాకారం చేయడమే.





# భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవు

**అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నాం**

**బండి సంజయ్, ఈటెల మధ్య సయోధ్యకు యత్నం**

**ఎంపి లక్ష్మణ్ నివాసంలో ఇద్దరు నేతలతో అభయ్ పాటిల్ చర్చలు**

**తెలంగాణలో అధికారం బిజెపిదేనన్న ఎంపి లక్ష్మణ్**



**హైదరాబాద్,జులై 18,ప్రజావినికిడి**

తెలంగాణ భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నామని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య ఉన్న విభేదాలపై ఆయన స్పందించారు. కీలక నేతల మధ్య విభేదాలపై అధిష్ఠానం దృష్టి సారించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ తో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ భేటీ అయ్యారు. ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఇరువురు నేతలతో గంట పాటు సమావేశం జరిగింది. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని అభయ్ పాటిల్ వారికి సూచించారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించిన అంశాల్లో ఇద్దరూ కలిసి పని చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే.. అంతర్గతంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. అనంతరం ఇరువురు నేతలతో కలిసి ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో భాజపాను అధికారంలోకి తీసుకురావడంపై చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్‌పై కోపం ఉందని, అలాగే బీఆర్ఎస్‌పై నమ్మకం లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, జమిలి ఎన్నికలు జరుగుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భాజపాను అధికారంలోకి తెచ్చేందుకు తామంతా కలిసి పనిచేస్తామని వివరించారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఏజెన్సీ చట్టాలు అధికారులు అమలు చెయ్యాలి

**జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి**

**ఫిర్యాదులు చేసిన పట్టించుకోని మండల రెవెన్యూ అధికారి..**

**అక్రమార్కులకు రెవిన్యూ అధికారుల అండ...**



**వాజేడు జులై 19,ప్రజావినికిడి** ఏజెన్సీ చట్టాలు అమలు చేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వాజేడు మండల కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడారు. వాజేడు మండలంలో ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనేతరులు ఆదివాసుల భూ ఆక్రమణలు ఎన్నో జరుగుతున్నాయని,మండల రెవిన్యూ అధికారి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంఘాల ఆధ్వర్యంలో అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణ చేస్తున్నారని అన్నారు.గిరిజనేతర్ల అక్రమాలకు అధికారుల అండదండలు ఉన్నాయని తేల్చిచెప్పారు.వలస గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా చొరబడి ఆదివాసి భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని, అదే క్రమంలో మండల రెవెన్యూ అధికారి నయాబ్ తాసిల్దార్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.1/70 చట్టానికి విరుద్ధంగా జరుగుతున్న భూముల క్రయవిక్రయాలు ఆపాలని సాయి డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,మండల కార్యదర్శి కారం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫాల్కన్ గ్రూప్ సిఎండి అమర్‌దీప్‌ను అరెస్ట్ చేసిన ఇడి

**14రోజుల రిమాండ్ విధించిన కోర్టు..చర్లపల్లికి తరలింపు**




**హైదరాబాద్,జులై 18,ప్రజావినికిడి**

ఫాల్కన్ గ్రూప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అమర్‌దీప్ అరెస్ట్‌ను చూపించారు అధికారులు. అనంతరం ఫాల్కన్ సీఎండీని న్యాయస్థానంలో హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో అధికారులు అమర్‌దీప్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. ఫాల్కన్ సంస్థ.. పెట్టుబడిదారులకు 11 శాతం నుంచి 21 శాతం వరకు అధిక లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి భారీగా నిధులు సమీకరించినట్లు ఈడీ గుర్తించింది. మొత్తం రూ.4,215 కోట్ల మేర పెట్టుబడులు సేకరించినట్లు వెల్లడించింది. కొత్త పెట్టుబడిదారుల నుంచి వచ్చిన డబ్బుతో పాత పెట్టుబడిదారులకు చెల్లింపులు చేసినట్లు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు రూ.792 కోట్లను నేర ఆదాయంగా (ఖసనీఇ॥టబ నౌ అసతిప।) గుర్తించినట్లు తెలిపింది. ఇప్పటికే ఈ కేసులో రంగారెడ్డి జిల్లాలోని ఆస్తులతో పాటు హాకర్ 800ం విమానం సహా రూ.20.6 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. విచారణకు సహకరించకపోవడంతో ఖఓం సెక్షన్-19 కింద అమర్‌దీప్ కుమార్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఫాల్కన్ మనీలాండరింగ్ కేసులో నిధుల మళ్లింపు, ఇతర నిందితుల పాత్రపైనా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

# గుంటూరులో అమానవీయ ఘటన

**మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత**

**నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు**

**టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే**

**9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు**



**గుంటూరు,జులై 18,ప్రజావినికిడి**

గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత మ్లలెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. మ్లలెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు. నోటివికొచ్చినట్లు బూతులు తిడుతూ నడిరోడ్డుపై 10 నిమిషాల పాటు కూర్చోబెట్టి.. మూత్రం పోసుకువినేలా దాడి చేశారు. ఆమె వెంటపడి దుస్తులు చించేసి పూర్తిగా వివస్త్రను చేశారు. వదిలిపెట్టాలని బాధితురాలు ఎంతగా వేడుకున్నా కనికరించలేదు. నడిరోడ్డుపై మళ్లీ దౌర్జన్యానికి దిగగా.. స్థానిక మహిళలు అడ్డుకుని బాధితురాలికి దుస్తులు అందించారు. స్థానికులు గుమికూవిడడంతో వారు వెళ్లిపోయారు. అనంతరం స్థానికుల సహోవియంతో బాధితురాలు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. పోలీసులు మూర్తితో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఈ నెల 16న ఫిర్యాదు చేయడంతో మూర్తి, అతని సోదరితో కలిపి 9 మందిపై కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ డివిజన్ కార్యదర్శి వెంకటరమణమూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బాధితురాలితో రాజీ చేసేందుకు టీడీపీ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఈ వ్యవహారం వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి వెళ్లకముందే సద్దుమణిగేలా చూడాలని పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి కొందరు నేతలను పురవిమావియించినట్లు సమాచారం. బాధితువిలకు నచ్చవిజెప్పి.. లేదా బెదిరించి రాజీ కుదిర్చేలా చూడటానికి కొందరు నేతలు మధ్యవర్తిత్వం నెరపవిడం నగరంలో చర్చనీవియాంవిశమైంది. నిందితులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. హోం మంత్రి, మహిళా కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# యువకుని నరికి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు

**వాజేడు మండలంలో దారుణం**






**వాజేడు జులై 19,(ప్రజావినికిడి):**

వాజేడు మండలం,కృష్ణాపురం పంచాయతీ కడెకల్ దుబ్బగూడెంలో నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తుతెలియని దుండగుడు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గొడ్డలిని ఆయుధంగా ఉపయోగించి నరికి చంపారు సంఘటన స్థలంలో తీవ్ర రక్తపు మరకలు కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పోలీసులను తీసుకొని ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలన చేపట్టారు.దాడికి గురైన మడె చలపతి(35) మృతి చెందిన పరిస్థితి, దుండగుడి గుర్తింపుపై ఆరా తీస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఇండియా పోస్ట్ మస్కట్ డిజైన్ పోటీ..

**విజేతలకు రూ.2 లక్షల బహుమతి**



భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్) తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ అంబాసిడర్‌ను సృష్టించుకునేందుకు దేశ ప్రజలకు అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం 'ఇండియా పోస్ట్ మస్కట్ డిజైన్ కాంటెస్ట్'ను ప్రారంభించింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి మస్కట్ డిజైన్, పేరు విభాగాల్లో కలిపి మొత్తం రూ. 2 లక్షల నగదు బహుమతిని అందజేయనున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నేడు ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఇన్నోవేట్ ఇండియా 'మైగవ్' (MyGov) ప్లాట్‌ఫామ్ వేదికగా ఈ పోటీని నిర్వహిస్తున్నారు.విశ్వసనీయత, నమ్మకం, సమ్మిళితత్వం, సేవ, డిజిటల్ ఆవిష్కరణలు వంటి ఇండియా పోస్ట్ ప్రధాన విలువలకు ప్రతీకగా నిలిచే ఒక బ్రాండ్ అంబాసిడర్‌ను రూపొందించడమే ఈ పోటీ ముఖ్య ఉద్దేశమని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ పోటీలో భారత పౌరులు ఎవరైనా పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమకు నచ్చిన ఒక ఒరిజినల్ మస్కట్ డిజైన్, దానికి తగిన పేరు, దాని వెనుక ఉన్న ఆలోచనను వివరిస్తూ ఒక సంక్షిప్త కాన్సెప్ట్ నోట్‌ను 'మైగవ్' (MyGov) ప్లాట్‌ఫామ్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఎంట్రీలను జులై 15 నుంచి ఆగస్టు 15 వరకు స్వీకరిస్తారు.

సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ నగదు బహుమతులను ప్రకటించింది. మస్కట్ డిజైన్ విభాగంలో ఉత్తమ డిజైన్‌కు మొదటి బహుమతిగా రూ. 75,000, రెండో బహుమతిగా రూ. 50,000, మూడో బహుమతిగా రూ. 25,000 అందజేస్తారు. అలాగే, మస్కట్ పేరు కోసం కూడా ప్రత్యేకంగా బహుమతులు ఉన్నాయి. ఉత్తమ పేరుకు మొదటి బహుమతిగా రూ. 25,000, రెండో బహుమతికి రూ. 15,000, మూడో బహుమతికి రూ. 10,000 చొప్పున ఇవ్వనున్నారు. విజేతలందరికీ నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు కూడా అందిస్తారు. డిజైన్, పేరుకు సంబంధించిన బహుమతులను వేర్వేరుగా ప్రకటిస్తారు.ఈ పోటీలో ఎంపికైన మస్కట్, ఇండియా పోస్ట్ అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తుంది. దీనిని శాఖకు సంబంధించిన అన్ని ప్రచార కార్యక్రమాలు, ఫిలాటెలిక్ ఉత్పత్తులు, ప్రజా అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఇతర అధికారిక కమ్యూనికేషన్‌లలో ఉపయోగిస్తారు.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, డిజైనర్లు, కళాకారులు, సృజనాత్మక నిపుణులు ఈ పోటీలో పాల్గొని, ఇండియా పోస్ట్ భవిష్యత్ దృశ్య గుర్తింపును రూపొందించడంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం కోరింది.

కాగా, ఇండియా పోస్ట్ తన ఆర్థిక పనితీరును మెరుగుపరుచుకుంటున్న తరుణంలో ఈ పోటీని ప్రకటించడం గమనార్హం. ఇటీవల, తపాలా శాఖ ఒక ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మొదటిసారిగా రూ. 4,000 కోట్ల టర్నోవర్ మార్కును దాటింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ. 4,008.95 కోట్ల రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భారత తుది జట్టులో మార్పులు

• తుది జట్టులోకి కేఎల్ రాహుల్




మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది. టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, శివమ్ దూబే, హర్ష్ దూబే, అక్షర్ పటేల్, బుమ్రా, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్

# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

• బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా



తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది.భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరపున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు.మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్-రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.

# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 10-5తో ముందంజ వేసింది. అయితే చైనా స్టార్ కూడా పోరాటాన్ని కొనసాగిస్తూ స్కోరును సమం చేసే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య 51 షాట్లతో సాగిన సుదీర్ఘ ర్యాలీ ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో స్కోరు 19-19 వద్ద సమమైంది. అలాంటి ఒత్తిడి పరిస్థితుల్లో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి వరుస రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా కనిపించింది. నెట్ దగ్గర చురుకైన ఆటతో పాటు క్రాస్ డ్రాప్ షాట్లతో యుఫీయ్‌ను ఇబ్బంది పెట్టింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచిన సింధు, ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. స్కోరు 15-10 వద్ద ఉండగా యుఫీయ్ గాయం తీవ్రత పెరగడంతో మ్యాచ్‌ను కొనసాగించలేక వెనుదిరిగింది. ఈ విజయంతో పీవీ సింధు రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ఆమె చివరిసారి 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో ఫైనల్ ఆడి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత పలు టోర్నీల్లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ ఫైనల్‌కు చేరలేకపోయింది. ప్రస్తుతం జపాన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరడం ద్వారా మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటున్న సంకేతాలు ఇచ్చింది.

# ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం




ఫిఫా అధికారిక ప్రకటన ప్రకారం, జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగే స్పెయిన్ vs అర్జెంటీనా ఫైనల్ విజేత జట్టు సభ్యులు బెస్పోక్ (కస్టమ్) చాంపియన్‌షిప్ రింగ్స్‌ను అందుకోనున్నారు. ఇవి ఫిఫా పోటీల్లో ఇప్పటివరకూ ఎప్పుడూ ఇవ్వని మొదటి రింగ్స్. రింగ్ ఒక వైపు ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీనీ, మరో వైపు విజేత జట్టు గుర్తింపును ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. బంగారు రంగులో, నీలి సఫైర్స్, డైమండ్స్‌తో అలంకరించిన ఈ రింగ్స్ అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. మొత్తం 2,026 లిమిటెడ్ ఎడిషన్ రింగ్స్ తయారుచేశారు. వీటిలో 30 రింగ్స్.. విజేత జట్టు సభ్యుల (ప్లేయర్స్, స్టాఫ్) కోసం రిజర్వ్ చేశారు. మిగిలిన సుమారు 1,996 రింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ కోసం అమ్మబోతున్నారు. ఇప్పటి వరకు అధికారిక ధర ప్రకటించలేదు. ఒక్కో రింగ్ సుమారు ￡25,000 (సుమారు ?21 లక్షలు) ఉండవచ్చని అంచనా ఉంది. బంగారు, డైమండ్స్, సఫైర్స్‌తో తయారైన లగ్జరీ రింగ్ కాబట్టి ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రతి రింగ్ ఇండివిడ్యువల్‌గా నంబర్ చేసినది. ఇది టోర్నమెంట్‌ను స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంకేతం. ఫిఫా ఈ చర్యను అమెరికన్ స్పోర్ట్స్‌లోని చాంపియన్‌షిప్ రింగ్స్ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని కదిలించింది. కొందరు ఫ్యాన్స్ దీనిని స్వాగతించగా, మరికొందరు ఫుట్‌బాల్‌కు అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్స్ అని విమర్శించారు. అయినప్పటికీ, విజేతలు.. ట్రోఫీ, గోల్డ్ మెడల్స్‌తో పాటు ఈ రింగ్స్‌ను కూడా అందుకోవడం చరిత్రాత్మకం అవుతుంది. రింగ్ డిజైన్‌లో ఫిఫా వరల్డ్ కప్ లోగో, తద్వారా ఈ రింగ్ ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందుతుంది. ఈ ప్రకటన ఫిఫా ఆర్గనైజేషన్ ద్వారా జూలై 16-17న వెలువడింది. ఈ టోర్నమెంట్.. హోస్ట్ దేశాలైన కెనడా, మెక్సికో, ఖూూలో జరుగుతోంది. ఫైనల్‌లో స్పెయిన్ (యూరో చాంపియన్స్), అర్జెంటీనా (డిఫెండింగ్ చాంపియన్స్) మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ రింగ్స్ విజేతల గౌరవాన్ని మరింత పెంచుతాయని ఫిఫా తెలిపింది. ఫ్యాన్స్ ఈ రింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇవి కలెక్టర్స్ ఐటెమ్‌గా మారవచ్చు. ఫిఫా ఈ కొత్త ట్రెండ్‌తో వరల్డ్ కప్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాలని భావిస్తోంది. మొత్తంగా, ఇది ఫుట్‌బాల్‌లో ఆధునికీకరణకు ఉదాహరణ.

# రామ్‌చరణ్-సుకుమార్ కాంబో


## ఆర్‌సీ 17 పట్టాలకెక్కనుందని ప్రచారం



ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రియాంక చోప్రా బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల



మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

### ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్



రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ ÷ట్ లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ వార్ డ్రామాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా

# మరోమారు వార్తల్లో నటి నమిత

## స్లిమ్‌గా మారిన ఫోటోలతో నెటిజన్ల ఆసక్తి



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నమిత సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కన్నడ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'సొంతం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. 'ఒక రాజు ఒక రాణి', 'ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి', 'బిల్లా', 'నాయకుడు', 'సింహా', 'మన్యం పులి' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన 'సింహా' సినిమాలో ఆమె గ్లామర్, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెళ్లి అనంతరం సినిమాలకు విరామం ఇచ్చిన నమిత గత కొన్నేళ్లుగా పూర్తిగా కుటుంబ జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే తాజాగా ఆమె ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి సరికొత్త లుక్‌లో కనిపించడంతో.. త్వరలోనే మళ్లీ వెండితెరపై రీఎంట్రీ ఇవ్వబోతున్నారా? అనే చర్చ సినీ వర్గాల్లో మొదలైంది. అయితే దీనిపై నమిత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# బేబీ బంప్‌తో రెబా మోనికా



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సామజవరగమన' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నవ్వుతో సౌత్ ఇండియాలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ నటి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. థాయిలాండ్‌లోని పుకెట్ బీచ్ రిసార్ట్‌లో రెడ్ కలర్ ప్రింటెడ్ మ్యాక్సీ డ్రెస్ ధరించి, తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఆమె దిగిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్ పెళ్లి తర్వాత కూడా కెరీర్‌లో దూకుడు: మోడలింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రెబా మోనికా జాన్ ట్రెడిషనల్ శారీస్ అయినా, మోడ్రన్ వెస్ట్రన్ వేర్ అయినా చాలా స్టైలిష్‌గా క్యారీ చేస్తుంది. ఈమె 2022 జనవరిలో తన చిరకాల మిత్రుడు జోమోన్ జోసెఫ్‌ను వివాహం చేసుకున్నారు. ఇక ఇక పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్న ఈ బ్యూటీ, తెలుగులో సామజవరగమన తో పాటు మృత్యుంజయ్, మ్యాడ్ స్క్వేర్ వంటి క్రేజీ చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న రెబా, ద నాకా పుకెట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. అక్కడ బీచ్ ఒడ్డున వైబ్రెంట్ రెడ్ ప్రింటెడ్ స్ట్రాపీ మ్యాక్సీ బీచ్ డ్రెస్ ధరించి సరికొత్తగా ఫోటోలకు పోజులిచ్చింది. హై లెగ్ స్లిట్ ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె తన మెటర్నిటీ లుక్‌ను ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రదర్శించింది. ఇక ఇక ఆమె ముఖంలో కనిపిస్తున్న ప్రెగ్నెన్సీ గ్లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. "ప్రెగ్నెన్సీ గ్లో అనేది నిజంగానే అద్భుతం" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఓటిటిలోకి బాలన్..ది బాయ్



'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ - ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ - ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613